క్లుప్తంగా

శరవేగంగా ఆలయ అభివృద్ధి పనులు



భోగేశ్వరాలయం రాజగోపురం మొదటి అంతస్తు స్లాబ్‌కు పూజ చేస్తున్న ఈఓ, చైర్మన్

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలసిన దుర్గాభోగేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నట్లు ఈఓ చంద్రశేఖరరెడ్డి, చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధ వారం రూ.71 లక్షలతో నిర్మిస్తున్న రాజగో పురం మొదటి అంతస్తును స్లాబ్ వేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రాజగో పురం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అనం తరం స్వామి వారికి స్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు శ్యాం సుందర్‌శర్మ, ధర్మకర్తలు పరమేశ్వరరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

బండి మెట్ట వేలంతో రూ.6 లక్షల ఆదాయం



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ రాంబాబు

పాణ్యం: బండిమెట్ట వేలం ద్వారా తమ్మరా జుపల్లె గ్రామ పంచాయతీకి రూ.6.65 లక్షల ఆదాయం సమకూరినట్లు డీఎల్‌పీఓ రాం బాబు, సర్పంచ్ విజయగౌరి తెలిపారు. మం డల పరిధిలోని తమ్మరాజుపల్లె గ్రామంలో మొదటి సారిగా టిప్పర్లకు గేటు వసూలు చేసేందుకు బహిరంగా వేలం నిర్వహించారు. డీఎల్‌పీఓ మాట్లాడుతూ వేలంలో 18 మంది పాటదారులు పాల్గొనగా గ్రామానికి చెందిన మండ్ల మధు రూ.6లక్షల 65వేలకు పాటను దక్కించుకున్నాడని తెలిపారు. ఆరు టైర్ల టిప్ప ర్‌కు రూ.35, ఆపై టైర్ల టిప్పర్‌కు రూ.50 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. పాటదారుడికి ఏడాదిపాటు వసూ లుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, బత్తుల శేషిరెడ్డి, జగిలి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల పట్టివేత

కర్నూలు (న్యూసిటీ): ఆదోని మండలం ఎస్. కొండాపురంలో అక్రమంగా మట్టిని తరలి స్తున్న రెండు ట్రాక్టర్లు, టిప్పర్‌ను బుధవారం జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాలు.. విజిలెన్స్ అడిషనల్ డైరె క్టర్ బైరాగి నాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, టిప్పర్ పట్టుబడ్డాయి. ఎంత మోతాదులో మట్టిని తవ్వారో పరిశీలించి వాహనాల యజమానులకు జరిమానా విధి స్తామని డీడీ తెలిపారు.

ఈ శ్రామ్ కార్డుతో పథకాలు

కర్నూలు(రాజ్‌విహార్): అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకా లకు ఈ-శ్రామ్ గుర్తింపు కార్డు తప్పనిసరి అని కార్మిక శాఖ కర్నూలు సహాయాధికారి కేశన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా ఈ శ్రామ్ కార్డులు పొందాలని, సమీపంలోని సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

27న ఉచిత వైద్య శిబిరం

కర్నూలు(సెంట్రల్): సుందరయ్య స్ఫూర్తి కేం ద్రం, ప్రజా వేదిక ఆధ్వర్యంలో జీబీఆర్ ఫౌం డేషన్ సహకారంతో ఇందిరాగాంధీ నగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఈనెల 27న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ కన్వీ నర్ బి.రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీపీ, షుగర్, పక్ష పాతం, మూర్ఛ వ్యాధులకు రెండు నెలలకు సరిపడా మందులు ఉచితంగా అందజేయను న్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగంచేసుకోవాలని ఆయన కోరారు.

ఆర్చరీ పోటీలు ప్రారంభం

కర్నూలు (టౌన్): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆర్చరీ పోటీలను బుధవారం కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కెవి. సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా కారుల అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, క్రీడా ప్రతినిధులు గంగాధర్, దాసరి సుదీర్, చిట్టిబాబు, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, వెం కటేశ్వర్లు పాల్గొన్నారు.

7న శ్రీకృష్ణ జన్మాష్టమి

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో సెప్టెం బర్ 7న ఇస్కాన్ జగన్నాథ మందిరంలో శ్రీకృ ష్ణ జన్మాష్టమి మహోత్సవాన్ని నిర్వహించను న్నట్లు ఇస్కాన్ బాధ్యులు రామకృష్ణ చైతన్య ప్రభు తెలిపారు. తెల్లవారు జాము నుంచే పూజలు ప్రారంభమవుతాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తున్నాం

- అర్హత ఉంటే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు
- తండ్రి కంటే మిన్నగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న సీఎం జగన్
- టీడీపీ నేతలు రాక్షసుల్లా అడ్డు పడుతున్నారు
- గడివేములలో 40 ఏళ్ల తరువాత ఇళ్ల స్థలాల పంపిణీ
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి





గడివేములలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, పాణ్యంలో లబ్ధిదారురాలికి సంక్షేమ క్యాలెండర్ అందిస్తున్న ఎమ్మెల్యే

గడివేముల: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సొంతింటి కలను సకారం చేసే క్రమంలో ఇళ్లు కాదు..ఏకంగా ఊళ్లు నిర్మిస్తున్నామని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గడివేములలో అర్హులైన మహిళలకు ఇం టి పట్టాలను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత పెద్ద ఎత్తున ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం ఎన్నడూ చూడలేద న్నారు. పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వడం చరి త్రాత్మకం అన్నారు. గత టీడీపీ పాలనలో పేదవారికి సెంటు స్థలం కూడా మంజూరు చేయలేదని విమ ర్శించారు. అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గడివే ములలో 40 ఏళ్ల తరువాత ఇంత పెద్ద ఎత్తున ఇంటి పట్టాలు మంజూరు చేయడం మంచి పరిణామ న్నారు. పేదలకు లబ్ది అందకుండా టీడీపీ నేతలు రాక్షసుల్లా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఇంకా ఎవరైనా అర్హత కలిగి వారుంటే వలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. అంతకు ముందు లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన శిలాఫ లకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మద్దిలేరు వాగుకు తూము ఏర్పాటు కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామంలో అర్హులైన 271 మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నంద్యాల ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, హౌసింగ్ ఏఈ మూర్తి, డీటీ రంగనాథ్, ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ బాలచెన్ని, నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, దేశం నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం గడివేములలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇం టింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను వివ రిస్తూ సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. వృద్ధు లను, ప్రజలను ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో పాణ్యంను ఆదర్శంగా తీర్చిదిద్దాం

పాణ్యం: ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక ఓటర్లు కలి గిన నియోజకవర్గం పాణ్యంలో గత ముప్పై ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఒక ఎత్తయితే వైఎస్సార్‌సీపీ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి ఓ మైలురాయని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యంలోని సచివాలయం-4 పరి ధిలో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాణ్యం నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకు పోతోందన్నారు. పరిశ్రమలతో పాటు స్వయం ఉపాధి కేంద్రాలు, కొత్త ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టులతో అభివృద్ధికి బాటలు వేశామన్నారు. కోట్లాది నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు నిర్మించినట్లు చెప్పారు. సోలార్, మైనింగ్, మార్కెట్ యార్డు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పాటు 14, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఏళ్ల నాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామ న్నారు. పాణ్యం పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ తది తర పనులకు రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. నాలుగేళ్లలోనే ఈ పురోగతి సాధించామ ని, మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి

పాణ్యంలో ఇంటర్మీయట్ వరకే విద్యా సౌకర్యం ఉండడంతో సమస్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పాణ్యంలో డిగ్రీ కళాశాల మం జూరు చేయించామని, ప్రస్తుతం రెండవ ఏడాది సీట్ల భర్తీ కూడా జరుగుతోందని ఎమ్మెల్యే వివరిం చారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంక టేశ్వర్లు, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు సుబ్బరా యుడు, పుల్లయ్య, కరుణాకర్‌రెడ్డి, మాదాసు వెంక టస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల నుంచి అద్దె ఇంట్లో అవస్థలు



మా కుటుంబం 20 ఏళ్ల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నాం. నేను ఎన్నడూ కార్యాలయాల చుట్టూ తిరగలేదు. గ్రామ వలంటీర్ మా ఇంటికి వచ్చి వివరాలు నమోదు చేసుకుని వెళ్లాడు. వెంటనే ఇంటిపట్టా మంజూరైం ది. చాలా సంతోషంగా ఉన్నాం. అద్దె ఇంట్లో ఉండా ల్సిన బాధలు తప్పాయి. మా కుటుంబం సీఎం వైఎస్ జగనన్నకు రుణపడి ఉంటాం.

– సరస్వతి, గడివేముల

పండ్ల తోటల సాగును ప్రోత్సహించండి



ఉప్పలపాడులో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న పీడీ అమరనాథ్‌రెడ్డి

ఓర్వకల్లు : ఉపాధి హామీ కింద పండ్ల తోటల పెంప కానికి రైతులను ప్రోత్సహించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అమరనాథ్‌రెడ్డి అన్నారు. సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం మండ లంలోని ఉప్పలపాడుకు చెందిన విజయ భాస్కర్ రెడ్డి పొలంలో నాటిన సీతాఫలం మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం అదే గ్రామంలో జగనన్న హౌసింగ్ కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణా లను పరిశీలించి సంతృప్తి చెందారు. ఇళ్ల నిర్మాణ విషయంలో ఏమైన సమస్యలు వున్నాయా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుం చి ఓర్వకల్లు జగనన్న కాలనీకి నిర్మిస్తున్న ముఖ ద్వార పనులను పరిశీలించి, పనులను నాణ్యతగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో ఏపీఓ కుమార్‌సాయినాథ్, టీఏలు, ఎఫ్ఏ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ఓర్వకల్లు : జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మా ణాలను త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ అమరనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మండలంలో చేపట్టిన పలు రకాల అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నవరత్నాలు-పేదలం దరికీ ఇళ్లు కార్యక్రమం కింద అర్హులైన ప్రతి పేదవా డికి పక్కా గృహాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు సూచిం చారు. ఓర్వకల్లు జగనన్న హౌసింగ్ కాలనీని త్వరలో ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధ మవుతున్న నేపథ్యంలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే రెండో విడత మన బడి నాడునేడు పనుల పురోగతిలో వేగం పెం చాలని పీఆర్ ఏఈ రామసుబ్బారెడ్డిని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎం పీడీఓ శివనాగప్రసాద్, ఏపీఓ కుమార్‌సాయినాథ్, ఏఈలు రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్ట పునరుద్ధరణ పనులు ప్రారంభం



చెరువుకు మట్టితో కట్ట వేస్తున్న దృశ్యం

గూడూరు రూరల్ : పెంచికలపాడులోని చెరువు కట్టను ధ్వంసం చేయడంపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు పునరుద్ధరణ పనులను బుధవారం ప్రారంభించారు. స్థానికులు కొందరు చెరువులో పట్టా లను పొంది పంటలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే డబ్బు వస్తుందన్న ఆశతో పవన విద్యుత్ కోసం గాలిమరలు అమర్చే గ్రీన్‌కో కం పెనీకి రెండేళ్ల పాటు లీజు కింద చెరువు భూములను రైతులు ఇచ్చారు. లీజుకు తీసుకున్న కంపెనీ వారు వందల ఏళ్ల నాటి చెరువు కట్టను తొలగించి చదును చేశారు. భారీ వర్షాలు వచ్చి చెరువు నిండితే గ్రామం లోకి నీరు వచ్చే అవకాశం ఉండటంతో కె.నాగలాపు రం, పెంచికలపాడు గ్రామాల ప్రజలు రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. స్పం దించిన ఇరిగేషన్ అధికారులు చెరువు కట్ట పునరు ద్ధరణ పనులను చేపట్టారు. ఎర్రమట్టితో కట్టను ఏర్పాటు చేసే పనులను చురుగ్గా సాగుతున్నాయి. దీక్షలో పాల్గొన్న వారందరికి సీపీఎం డివిజన్ కార్యదర్శి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా డీపీఎం అబ్దుల్ రహిమాన్

గూడూరు: పొదుపు మహిళలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను మెరుగు పరచుకోవాలని జిల్లా డీపీఎం ఏ.అబ్దుల్‌రహిమాన్ అన్నారు. పట్టణంలో గ్రామైక్య సంఘం మహిళలకు మూడు రోజులు శిక్షణ, అవగాహన సదస్సులు స్థానిక వైకేపీ కార్యాల యంలో నిర్వహిస్తున్నారు. రెండో రోజైన బుధ వారం డీపీఎం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రుణాలు ఒక్కటే కాదు వారి స్థితిగతుల గురించి కూడా మహిళలు చర్చించుకోవాలన్నారు. ఆర్థిక పరి స్థితులు మెరుగుపరుచుకోవడానికి ఒకరికొకరు సల హాలు, సూచనలు ఇచ్చుకోవాలని సూచించారు. రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు. ఏపీఎం సుధాకర్, ఐబీ ఏపీఎం ప్రభావతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయంపై సంబరాలు



ఆల్ ది బెస్ ఇస్రో అంటూ విద్యార్థుల ప్రదర్శన



గూడూరులో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న ప్రజలు

గూడూరు: పట్టణంలో బుధవారం రాత్రి చం ద్రయాన్ విజయోత్సవాలు నిర్వహించారు. చం ద్రుడి పై చంద్రయాన్ – 3 విజయవంతంగా ల్యాం డ్ అయిన సందర్భంగా పట్టణ వాసులు బాణాసం చా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

ట్రిపుల్ ఐటీలో చంద్రయాన్-3 ప్రత్యక్ష వీక్షణ

కర్నూలు సిటీ: నగర శివారు జగన్నాథగట్టులోని ఇం డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ డిజైన్ మాన్యుఫ్యాక్చరింగ్(ట్రిపుల్ ఐటీ)లో బుధవారం సాయంత్రం చంద్రయాన్-3 జాబిలిపై దిగే దృశ్యాలను వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెనెట్ హాలులో ఏర్పాటు చేసిన ప్యానల్స్ ద్వారా విద్యార్థులు ఆ దృశ్యాన్ని చూసి ఆనందిం చారు. జాబిలిపై విక్రమ్ ల్యాండర్ దిగిన వెంటనే సంబరాలు చేసుకున్నారు.

మాంటిస్సోరిలో..

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం నిర్వహించిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై కాలు మోపడంతో బుధవారం సాయంత్రం స్థానిక ఎ.క్యాంపులోని మాంటిస్సోరి హైస్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు 'ఆల్ ది బెస్ట్ ఇస్రో' అంటూ అక్షరాల రూపంలో నిల్చొని అభినం దనలు తెలిపారు.

ఆడిట్ రిపోర్టులు ఇవ్వండి

కర్నూలు(అగ్రికల్చర్): గ్రామీణ, పట్టణ ప్రాంతా లకు చెందిన డీఆర్‌డీఏ-వైకేపీ, మెప్మా ఆధ్వర్యం లోని మ్యాక్స్ సంఘాలకు సంబంధించి 2022-23 ఆర్థిక సంవత్సర ఆడిట్ రిపోర్టులను ఇవ్వాలని జిల్లా సహకార అధికారి ఎస్.రామాంజ నేయులు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయకసహకార సంఘాల చట్టం కింద ప్రత్యే కంగా నమోదైన సంఘాలు.. 2022-23లో చేపట్టిన లావాదేవీలపై ఆడిట్ చేయించాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నెల రోజుల్లో ఆడిట్ రిపోర్టులను తమ కార్యాలయంలో సమర్పించాలని, లేకపోతే ఆయా సంఘాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.

పంట నమోదు చేసుకునేలా అవగాహన

కల్లూరు: మండలంలోని రైతులందరూ సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ (పంటనమోదు) చేసుకునేలా అవగాహన కల్పించాలని ఏఓ శ్రీనివాసరెడ్డి ఆదేశిం చారు. బుధవారం కల్లూరు తహసీల్దార్ కార్యాల యంలో వీఏఏ, వీఆర్వోలతో సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటను వారి పొలంలోనే ఫొటో తీసి యాప్‌లో నమోదు చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ ప్రారంభోత్సవ పూజలు

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌లో గ్రామ పెద్దలు, ప్రజలు, వాల్మీకుల సహకారంతో నూత నంగా నిర్మించిన శ్రీ వాల్మీకి రామాలయ ప్రారంభో త్సవ పూజా కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని గ్రామ పెద్దలు బుధవారం తెలిపారు. గ్రామంలో మూడు రోజుల పాటు శ్రీ వాల్మీకి, శ్రీ సీతా, లక్ష్మణ, ఆంజనేయ సమేత రాములు, నవగ్రహాలు, శ్రీ నాగుల దేవతా విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు జరుగుతాయన్నారు. శనివారం ఉదయం 5:16 గంటలకు యంత్ర, విగ్రహ, ప్రాణ ప్రతిష్ఠలు, 9:30 గంటలకు ధ్వజస్తం భ ప్రతిష్ఠ కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్న దానం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్

కర్నూలు (న్యూటౌన్): అర్హులైనవారందరికీ వైఎ స్సార్ పింఛన్ కానుక అందించాలని కర్నూలు ఎం పీడీఓ అజాంఖాన్ అన్నారు. బుధవారం కర్నూలు మండలంలోని పసుపుల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పింఛన్ల వెరిఫికేషన్‌ను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ బీ తాండ్రపాడు, బసవపురం, దిన్నె దేవరపాడు, ఈ తాండ్రపాడు, గార్గేయపురం, జి సింగవరం, గొందిపర్ల, నందనపల్లె, నిడ్జూరు, పి రుద్రవరం, పడిదెంపాడు, పంచలింగాల, ఆర్ కొం తలపాడు, రేమట, సుంకేసుల, ఉల్చాల గ్రామా లకు సంబంధించి పింఛన్లను వెరిఫికేషన్ చేస్తు న్నామని చెప్పారు. ఇందులో అర్హులుగా గుర్తించిన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పసుపుల పంచాయతీ కార్యదర్శి హేమంత్ కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్ : మండలంలో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల వివరాలను పరిశీలించి యాప్‌లో నమోదు చేసే కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఎంపిడీఓ చంద్రశేఖర్ తెలి పారు. బుధవారం మండలంలోని అమడగుంట్ల, ఎర్రదొడ్డి, గోరంట్ల, కోడుమూరు గ్రామ సచివాల యాల పరిధిలోని పింఛన్ అర్జీదారుల వివరాలను పరిశీలించారు. ఈఓఆర్డీ మంజుల ఉన్నారు.

ఆధార్ నమోదుకు ప్రత్యేక కేంద్రాలు

కర్నూలు (టౌన్): ఆధార్ కార్డు నమోదు, మార్పు, చేర్పులకు నగరంలోని 14 ప్రాంతాల్లో ప్రత్యేక కేం ద్రాలు ఏర్పాటు చేశామని నగరపాలక అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఇవి మరో రెండు రోజుల పాటు(ఈనెల 25 వరకు) మాత్రమే పనిచేస్తాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రత్యేక కేంద్రాలు ఇవే..

నాగప్ప వీధి (సచివాలయం నెంబర్-131), మం గల్ వీధి (9), మామిదాలపాడు (99), వెంకటాద్రిన గర్ (70), బుధవారపేట (33), ఎన్‌టీఆర్ కాలనీ (107), లక్ష్మీనగర్ (61), గాంధీనగర్ (30), శ్రీనివాసనగర్ (90), దండిగేరి (20), రామలింగేశ్వ ర్‌నగర్ (115), ఐటీసీ కంపెనీ (78), చల్లా కాంపౌం డ్ (121), శ్రీనగర్ కాలనీ(51) సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఘనంగా 'టంగుటూరి' జయంతి

గూడూరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పం తులు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరి గాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ అధ్యక్షతన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు చంద్రశేఖర్, కోటేశ్వరి, ప్రసన్న కుమారి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి



అధికారులకు సూచనలిస్తున్న మత్స్యశాఖ డీడీ

సి.బెళగల్: మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలలో పురోగతి సాధించాలని, లేక పోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల హెచ్చరించారు. బుధవారం ఆమె మండల అధికారులతో కలసి కంబదహాల్ గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వ హించి ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను, ప్రొత్సహకాలను తెలియ జేశారు. పంచాయతీ కార్యదర్శి అభిషేకం, సచివా లయ ఉద్యోగులు ఉన్నారు.

ప్రాధాన్యత భవన నిర్మాణాలను పూర్తి చేయండి

సి.బెళగల్: మండల పరిధిలోని గ్రామాలలో జరుగు తున్న ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేసే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల హెచ్చరిం చారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పీఆర్ కర్నూలు డీఈ మహేశ్వరరెడ్డితో కలసి గ్రామాలలో చేపట్టిన సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లీనిక్, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలపై చర్చించారు. గ్రామ సచివాలయాల నిర్మాణాలకు గతంలో ఉన్న రూ.40 లక్షలకు అదనంగా మరో రూ.3.60 లక్షలను పెరి గిన ధరలకు అనుగునంగా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఇన్‌చార్జ్ పీఆర్ ఏఈ గంగ రాజు, వర్క్ఇన్‌స్పెక్టర్ పాపా రాయుడు, ఇంజినీర్ అసిస్టెంట్లు ఉన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

గూడూరు రూరల్: లబ్ధిదారులు గృహ నిర్మాణా లను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ జమ్మన్న సూచించారు. కె.నాగలాపురంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు చురుగ్గా కొనసాగు తున్నాయన్నారు. ప్రతి వారం లబ్ధిదారులతో మాట్లాడి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గృ హాలకు అవసరమైన ఇసుక, సిమెంటు, స్టీల్ వంటి సామగ్రిని అందించడంతో పాటు బిల్లులను మం జూరు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలువురు గృహా లను పూర్తి చేసుకున్నారని తెలిపారు. మిగిలిన గృ హాలను కూడా రెండు నెలల్లో పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం



దేవమాడలో కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

కర్నూలు (న్యూటౌన్): పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలపు సతీష్ అన్నారు. బుధవారం కర్నూలు మండలం దేవమాడ గ్రామంలోని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి స్వయంగా రోగులను పరీక్షించి వైద్య సేవలందించారు. అనంతరం ఈ తాండ్రపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటరమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

కోడుమూరు రూరల్ : విద్యార్థుల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 25న కర్నూలులోని ఎస్టీయూ భవనంలో నిర్వహిస్తున్న ఏఐ ఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములుగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మహాస భల కరపత్రాలను కోడుమూరు కళాశాల వసతి గృహం విద్యార్థు లతో కలిసి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అడ్డంకిగా ఉన్న జీఓ నెం.77ను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మం డల నాయకులు వీరాంజనేయులు, అంజి, కిరణ్, శ్రావణ్, ఏసేపు తదితరులున్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కోడుమూరు రూరల్: గ్రంథాలయాల అభివృద్ధి– ప్రజల భాగ స్వామ్యం అనే అంశంపై గురువారం ఉదయం కోడుమూరులోని షాదీఖానాలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కోడు మూరు గ్రంథాలయాధికారి అశోక్ బుధవారం తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్, కార్యదర్శి ప్రకాష్ హాజరవుతార న్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించండి

కర్నూలు (న్యూటౌన్): గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులదేనని డిప్యూటీ ఈఓ హనుమంతరావు అన్నారు. బుధవారం కర్నూలు మండలం మిలిటరీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యా యుడి అసభ్యకర ప్రవర్తనపై విచారణ చేపట్టామని, ఉన్నతాధికా రులకు నివేదికను సమర్పిస్తామని చెప్పారు. అనంతరం ఉపా ధ్యాయులందరితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ విద్యార్థులు తమ పాఠశాలను దేవాలయంగా, గురువులను దేవుళ్లుగా భావించి మంచి ప్రవర్తనతో కలిగి ఉంటూ ఉన్నత స్థాయి ఉద్యోగాలే లక్ష్యంగా చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించి, ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడేలా ప్రోత్సహించాలన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

కోడుమూరు రూరల్ : మండలంలోని వర్కూరు గ్రామంలో గురు వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వివరిస్తారన్నారు. అలాగే సమస్య లను తెలుసుకుంటారన్నారు.